# నమస్తే తెలంగాణ
# హైదరాబాద్
హైదరాబాద్ - మేడ్చల్

I హైదరాబాద్, గురువారం 11 ఏప్రిల్ 2024 | HYDERABAD





నగరంలో జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి కేంద్రం

## వర్ష ప్రభావం తగ్గిన ఉష్ణోగ్రత

### గ్రేటర్ @ 36.8 డిగ్రీలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36.8డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24.9డిగ్రీలు, గాలిలో తేమ 31శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.



## నగరంలో 101 చలివేంద్రాలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : వేసవి తాపం నుంచి గట్టెక్కించేందుకు జలమండలి ప్రధాన ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. వివిధ అవసరాల కోసం బయటకు వచ్చే సామాన్య ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు నగరంలో ప్రధాన ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైతు బజార్లు, మార్కెట్లు తదితర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఓఆర్ఆర్ పరిధిలో 70, జీహెచ్ఎంసీ పరిధిలో 31 కలిపి మొత్తం 101 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే నాలుగు కేంద్రాలను ప్రారంభించి అందుబాటులోకి తెచ్చామని అధికారులు తెలిపారు.

### రంజాన్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

మక్కా మసీదు వద్ద వాటర్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వాటర్ బాటిల్స్, ప్యాకెట్ల ద్వారా నీరు అందజేస్తామని, మసీదులు ఉన్న ఇతర ప్రాంతాల్లో జలమండలి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. చలివేంద్రాల ఏర్పాటుతో తాగునీటితో పాటు మురుగు నీటి నిర్వహణ కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ఉండేందుకు మ్యాన్‌హోళ్లను శుభ్రం చేయనున్నామని చెప్పారు.

## 21న సృజనాత్మకత, ఆవిష్కరణ దినోత్సవం

సిటీబ్యూరో, ఏప్రిల్ 10(నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యాప్తంగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్(టీఎస్ఐసీ) నిరంతరం కృషి చేస్తున్నది. తాజాగా ప్రపంచ సృజనాత్మకత, ఆవిష్కరణ దినోత్సవం(ప్రపంచ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ డే)ను పురస్కరించుకొని ఈనెల 21వ తేదీన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజలు ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలకు చక్కని పరిష్కార మార్గాలు చూపే ఆవిష్కరణల ఫొటోలను తీసి పంపించాల్సి ఉంటుంది. ఔత్సాహికులు మొబైల్‌లో ఫొటోగ్రఫీ, డీఎస్ఎల్ఆర్ ఫొటోగ్రఫీ ద్వారా ఆవిష్కరణలను వెతికి తీసి టీఎస్ఐసీకి పంపించాలని సూచించారు. ఈనెల 15వ తేదీ లోగా తమ దరఖాస్తులను పంపించాలని, మరిన్ని వివరాలకు లింకు (https://t.co/A5DUHpcnk7)లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



మేడిపల్లిలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డి, తదితరులు

# 420 రేవంత్ హామీలేవీ?

## వంద రోజులైనా హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను వేటాడుదాం

**బీజేపీ కోసం కాంగ్రెస్ మల్కాజిగిరి, సికింద్రాబాద్‌లలో డమ్మీ అభ్యర్థులను పెట్టింది**

**ఇప్పటికీ సవాల్ చేస్తున్నా.. దమ్ముంటే రేవంత్ మల్కాజిగిరిలో పోటీకి రా..!**

**ఫోన్ ట్యాపింగ్‌పై పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాపింగ్‌పై పెట్టాలి**

**మేడిపల్లి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

మేడ్చల్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : ఎన్నో అబద్ధాలు చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసే వరకు వేటాడుతాం.. వేటాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మేడిపల్లిలో బుధవారం జరిగిన సన్నాహక సమావేశానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు.

### రూ.4వేల పింఛన్ ఎక్కడ?

100 రోజుల్లో అమలు చేస్తానన్న హామీలను నాలుగు నెలలైనా.. ఎందుకు అమలు చెయ్యలేదని ప్రశ్నించారు. కోటి 67 లక్షల మహిళలకు మహాలక్ష్మి పథకం అమలైందా..? ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికి రూ.4 వేల పింఛన్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా..? యువతకు ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నాడు.. ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన 420 హామీలు నేరవేర్చడం సాధ్యం కాదని రేవంత్ రెడ్డికి ముందే తెలుసని, అందుకే ఎంత సేపూ.. ఈ స్కాం.. ఆ స్కాం.. అంటూ కాలం గడుపుతున్నట్లు ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాపింగ్‌పై పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.

**బీజేపీ కోసం కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు**

బీజేపీ కోసం కాంగ్రెస్ మల్కాజిగిరి, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలకు డమ్మీ అభ్యర్థులను పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. చేవెళ్లలో పనికిరాని చెత్తను మల్కాజిగిరిలో పడివేశారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇలా డమ్మీ అభ్యర్థులను పెట్టుకుని సహకరించుకుంటున్నారని, కరీంనగర్‌లో ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ సవాలు చేస్తున్నా.. దమ్ముంటే మల్కాజిగిరిలో తనపై పోటీ చేయాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

### ప్రతిపక్ష బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తాం

బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పదేళ్ల అవకాశం ఇస్తే తాగునీటి, కరెంట్ సమస్యలను పరిష్కరించామని కేటీఆర్ అన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో పాటు కొత్త మెడికల్ కాలేజీలు, గురుకుల స్కూళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓడిపోయినంత మాత్రన కుంగిపోయేది లేదని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఏమి హామీలు అమలు చేయకపోయినా.. ప్రజలు మాకే ఓటు వేశారంటారని, మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తారని తెలిపారు.

### లోకల్.. నాన్ లోకల్ మధ్య పోటీ

మల్కాజిగిరిలో మనకు బీజేపీతోనే పోటీ ఉంటుందని కేటీఆర్ అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఏమైనా సహకరించిందా అని ప్రశ్నించారు. బీజేపీకి ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందర్ ఓడిపోయిన తర్వాత హుజురాబాద్‌కు, కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి ఓడిపోయి చేవెళ్లకు పోతుందన్నారు. పక్కాలోకల్ అయిన బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మల్కాజిగిరి ప్రజలు గెలిపించి తెలంగాణ గొంతుకను వినిపించాలన్నారు. గులాబీ జెండా మాత్రమే మన ప్రాంత ప్రయోజనాలను కాపాడుతుందని గుర్తించాలని అన్నారు.



## బీఆర్ఎస్‌ను ఓడించాలని.. కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

బీఆర్ఎస్‌ను ఓడించాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు నెలల్లోనే నాశనం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో తెలంగాణ రాష్ట్రం మరో 10ఏండ్లు వెనక్కి పోతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టి మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ అభివృద్ధి పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బందు చేసిందన్నారు.

### బీజేపీ వేస్తామన్న రూ.15 లక్షలు వచ్చాయా.?

కాంగ్రెస్ ఇస్తామన్న రూ.4 వేల పింఛన్లు ఇస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, రూ.2 వేల పింఛన్లు తీసుకుంటునోళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా రూ.4 వేల పింఛన్లు అందించలేదని మండిపడ్డారు. ప్రజల ఖాతాల్లో బీజేపీ వేస్తామన్న రూ.15 లక్షలు వచ్చినోళ్లు బీజేపీకి ఓటు వేయాలని రానోళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు.



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

## నేను పక్కా లోకల్.. ఆశీర్వదించండి

**ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

నేను పక్కాలోకల్.. మల్కాజిగిరి ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి, మంద సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా?

**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**



హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా అని హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ ప్రజలను మోసం చేసి మల్కాజిగిరికి ఈటల రాజేందర్ వస్తున్నట్లు చెప్పారు. 20 ఏళ్లు హుజురాబాద్ ప్రజలకు ఆయన చేసిందేమీ లేదన్నారు. ఒక్క రోజుకూడా బొట్టు పెట్టని ఈటల రాజేందర్ హిందుత్వం గురించి మాట్లాడుతున్నాడని అన్నారు. మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


# ట్యాంకర్ నీటి కోసం తప్పని నిరీక్షణ



**బుక్ చేసి మూడు రోజులైనా ట్యాంకర్ రాలేదని ఎక్స్‌లో వినియోగదారుడి ఆవేదన**

**ఫిల్లింగ్ కేంద్రం నుంచి రోజుకు ఐదు ట్యాంకర్లేనా అంటూ మండిపాటు**

సిటీబ్యూరో, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్‌లో వాటర్ ట్యాంకర్ పొందాలంటే అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సిందే..!! భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.. అందుకే వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ ఉంది? అయినా సరే ట్యాంకర్ బుక్ చేసిన 12 గంటల్లోగా ఇస్తామంటున్న జలమండలి ప్రకటనలకు క్షేత్రస్థాయిలో ఏ మాత్రం పొంతన లేదని నిరూపించే ఘటన ఇది.. రాజేంద్రనగర్ కిస్మత్‌పుర ఫిల్లింగ్ స్టేషన్ (జలమండలి ఫిల్లింగ్ పాయింట్) పరిధిలో సబిఉద్దీన్ అనే వ్యక్తి వాటర్ ట్యాంకర్ కోసం ఈ నెల 7వ తేదీన బుక్ చేశాడు. టోకెన్ నంబరు 8509తో బుకింగ్ సమయంలో 40 ట్యాంకర్లు ముందు వెయిటింగ్ జాబితాలో ఉన్నట్లు ఎస్ఎంఎస్ వచ్చింది. మరుసటి రోజు ట్యాంకర్ వస్తుందని భావించిన సదరు వ్యక్తికి చుక్కెదురైంది. మూడు రోజులు గడిచినా 40లో ఉన్న పెండింగ్ జాబితాలో 24 వరకు వచ్చింది. దీంతో విస్మయం చెందిన సదరు వ్యక్తి క్యూ కాదని అడ్డదారిలో ట్యాంకర్లు వెళ్తున్నాయా? అంటూ ఎక్స్ వేదికగా జలమండలి పనితీరును తూర్పారబట్టాడు. అధికారులు మాత్రం కిస్మత్‌పుర ఏరియాలో ఇటీవల కొత్తగా ఫిల్లింగ్ పాయింట్ (కేంద్రాన్ని) ఏర్పాటు చేశామని, కేవలం ఒక ట్యాంకర్ ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రారంభ సమయంలోనే ఉన్నందున పెండింగ్ జాబితా క్లియర్ చేసేందుకు రోజుల సమయం తీసుకుందని చెబుతున్నారు. సబిఉద్దీన్ బుకింగ్‌ను పూర్తిగా పరిశీలించామని, రోజుకు 5 నుంచి 6 ట్యాంకర్ ట్రిప్పులు మాత్రమే వెళ్తుండడంతోనే ఇబ్బంది వచ్చిందని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ట్యాంకర్ నీటిని అందిస్తున్నామని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.



Sabihuddin
@iamrealsabi
Follow

Dear @CoreenaSuares2 @TheNaveena I would request you to investigate this tanker system by @HMWSSBOnline since 3 days my queue has changed from 40 to 24. Which means 16 tankers provided in 3 days? Everytime it is like this. I strongly feel they are selling in black for ₹1000.

Dear Consumer, Your request for Tanker with Token No 8509 date 07-APR-24 is forwarded to Filling Station KISMATHPUR .Current Queue 37 -HMWSSB.

Dear Consumer, Your request for Tanker with Token No 8509 date 07-APR-24 is forwarded to Filling Station KISMATHPUR .Current Queue 37 -HMWSSB.

Dear Consumer, Your request for Tanker with Token No 8509

for Tanker with Token No 8509 date 07-APR-24 is forwarded to Filling Station KISMATHPUR .Current Queue 26 -HMWSSB.

Dear Consumer, Your request for Tanker with Token No 8509 date 07-APR-24 is forwarded to Filling Station KISMATHPUR .Current Queue 24 -HMWSSB.

Dear Consumer, Your request for Tanker with Token No 8509 date 07-APR-24 is forwarded

# సాయన్న సేవ.. కేసీఆర్ దీవెన

**కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నివేదిత**

**అధికారికంగా ప్రకటించిన బీఆర్ఎస్ అధిష్టానం**

కంటోన్మెంట్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : కంటోన్మెంట్ బీఆర్ఎస్ టికెట్‌ను ఎట్టకేలకు అధిష్టానం దివంగత నేత కుటుంబానికే కేటాయించింది. మే 13న జరగనున్న ఉప ఎన్నికల్లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదితను అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. స్థానిక నేతలతో ఆరా తీసిన కేసీఆర్ ఎట్టకేలకు అధికారికంగా నివేదిత పేరును బుధవారం వెల్లడించారు. దీంతో కంటోన్మెంట్ వ్యాప్తంగా సాయన్న వర్గీయుల్లో ఒక్కసారిగా ఆనందోత్సహాలు మిన్నంటాయి. కంటోన్మెంట్ నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సాయన్న, ఒకసారి గెలిచిన సోదరి లాస్యనందిత అక్కగా నివేదితను ఆశీర్వదిస్తారని ఆశాభావంతో ఉన్నారు. టికెట్ ప్రకటించిన నేపథ్యంలో కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు.

### వివాదరహిత రాలిగా పేరుండటంతోనే..

దివంగత ఎమ్మెల్యే సాయన్నకు వివాదరహితుడిగా కంటోన్మెంట్‌లో పార్టీలకు అతీతంగా మంచి పేరుంది. ఆయన మరణంతో ఒక్కసారిగా సాయన్న కుంటుంబం పట్ల సానుభూతి పెరిగిపోయింది. ఈ క్రమంలోనే సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అధిష్టానం పలు సర్వేలలో సాయన్న కుమార్తె లాస్యనందిత వైపే మొగ్గు ఉండడంతో టికెట్ ఇచ్చింది. కానీ ఫిబ్రవరిలో ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్యనందిత మృతిచెందింది. ఈ నేపథ్యంలో మే 13న జరగనున్న ఉప ఎన్నికల్లో సైతం సాయన్న కుటుంబం నుంచే టికెట్ ఇవ్వాలనే ఆలోచనలో పార్టీ అధిష్టానం నివేదితను అభ్యర్థిగా ఫైనల్ చేయడంతో కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, చిత్రంలో దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత (ఫైల్)

### 2017 నుంచి తండ్రి వెన్నంటే నివేదిత..

దివంగత ఎమ్మెల్యే సాయన్న రెండవ కూతురైన నివేదిత 2017 నుంచి తండ్రి సాయన్న వెంటే నడిచింది. 2018 ముందస్తు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సాయన్న ఆరోగ్యం క్షీణించడంతో అంతా తానై ముందడుగు వేసింది. 2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా లాస్యనందిత గెలవడంలో కీలక ప్రాత పోషించింది. అయితే రోడ్డు ప్రమాదంలో లాస్యనందిత మృతితో కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో అనూహ్యంగా కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేసులోకి వచ్చారు..

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు

**- గ్యాని నివేదిత, బీఆర్ఎస్ పార్టీ, కంటోన్మెంట్ అభ్యర్థి**

తనపై నమ్మకం ఉంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇటీవల కాలంలో తన చెల్లెలు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అకాల మరణంతో తేరుకోలేకుండా ఉన్న తమ కుటుంబంపై కేసీఆర్ చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోలేం. తనకు టికెట్ కేటాయించడంలో నైతిక మద్దతు తెలిపిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుగౌడ్, మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, సహా బోర్డు మాజీ సభ్యులు, జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సహకారం మరువలేనిది. ఎట్టి పరిస్థితుల్లో కంటోన్మెంట్‌పై గులాబీ జెండాను ఎగురవేస్తాం.

### కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివేదిత



| | | |
|---|---|---|
| పేరు | : | గ్యాని నివేదిత |
| తల్లిదండ్రులు | : | సాయన్న-గీత |
| పుట్టిన తేదీ | : | 24-11-1983 |
| పుట్టిన స్థలం | : | హైదరాబాద్ |
| స్థిర నివాసం | : | హైదరాబాద్ |
| కులం | : | ఎస్సీ |

విద్యాభ్యాసం : 10వ తరగతి వరకు సెయింట్ ఆన్స్ హైస్కూల్ సికింద్రాబాద్, ఎస్ఆర్ నగర్‌లోని గౌతమిలో ఇంటర్మీడియెట్, బోజిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్.

చిరునామా : ప్లాట్ నంబర్-47, గృహలక్ష్మీ కాలనీ, కార్ఖానా, సికింద్రాబాద్